# NITI KATHA SANGRAHAM

*In Telugu Verse*

BY

**K. GOPAUL RAU**

# KAVITVOPAYANAM

BY

K. GOPAUL RAU

## A Tribute in Verse to Their Majesties
## King George V and Queen Mary
## The Emperor and Empress of India

**Wrtiten in Honour of Their Visit to Madras**
**IN 1905-6**

## As the Prince and Princess of Wales

## ROYAL ACKNOWLEDGEMENT

*"The Private Secretary to the Prince of Wales is directed to thank Mr. K. Gopaul Rau for the copies of booklets containing Telugu verses, which he has been good enough to forward for His Royal Highness' acceptance."*

**PRESS OPINIONS**

THE HINDU—The poem is animated with deep sentiments of loyalty and devotion to the Throne and the Royal Visitors and contains many an admirable sentiment and idea poetically expressed. We congratulate the author on his production.

THE MADRAS STANDARD—The composition is all through characterized by a very genuine spirit of loyalty and its inspiration appears very distinctly in the fulness of expression of the Telugu portion and the enthusiasm with which the picture is there drawn. The composition in Telugu speaks extremely well of Mr. Gopaul Rau as a poet of great imagination and we wish him all success.

THE TELUGU PRESS HAS UNANIMOUSLY COMMENDED IT.

# APURVA SANGHA SAMSKARANAM

## The Unprecedented Social Reform

BY

K. GOPAUL RAU

**With an Introduction in English by**

**Mr. M. Ramakrishna Kavi, M. A.**

PLOT MARVELLOUS, NARRATION UNPARALLELED

*Dewan Bahadur*

## K. Krishnaswamy Rao, C.I.E., Writes

I READ with interest your satire 'అపూర్వసంఘసంస్కరణము' in Telugu Verse, on the reform activities of Indian communities. The verses are elegant and easy. You are apparently against mere preaching which involves no sacrifice, and ostensible performance of public duties with purely selfish motives. Your chief object is to call forcibly the attention of the public, to defects which ought to be removed. I hope and trust that your work may to some extent, help the cause of real progress.

I wish you success in your patriotic undertaking.'

PRICE As. 6: POSTAGE EXTRA

**COPIES CAN BE HAD OF THE AUTHOR**

**4, Acharappan Lane, George Town, Madras**



*K. Gopaul Rau*

Born : January 3, 1880 Photo in 1898

శ్రీరస్తు

# నీతికథాసంగ్రహము

ఇది

ఆంధ్రపద్యాత్మకంబుగ

## కొల్లకూరి గోపాలరావుచే

రచియింపఁబడి

మొదటి మూఁడు తరగతులకును పఠనీయగ్రంథముగ

దొరతనమువారిచే నంగీకరింపఁబడినది

పదవ కూర్పు 5,000 ప్రతులు
మొత్తము 20,000 ప్రతులు



☞ "నీతిలేనివాని నిందింత్రు లోకులు
లేదు నేఁగి లాఁతి లేకయున్నఁ;
గాన మానవుండు పూనిక నయవిద్య
గడనసేయ మొదల గడఁగవలయు"

---

PUBLISHED BY THE AUTHOR
4, Acharappan Lane, Georgetown, Madras
1915

Price As. 4, Postage Extra

వెల 4 అణాలు

# PREFACE

ON reading the Æsop's Fables, an idea flashed on my mind that there is a way of impressing effectively ethical and moral principles upon youthful minds by means of fables in their mother tongue in connection with the objects with which they are daily growing familiar. I am not forgetful of the fact that the Telugu Literature is replete with verses on the subject; but either the language in which they are clothed is too difficult for the youth to understand or the subject too sublime to comprehend. I therefore set myself to the task of translating a few of the fables in easy verse suited to the understanding of children; and some of my friends who saw the translation encouraged me in the undertaking. The book when published was well received by the public; and the rapid sale of the first two editions through which it has passed, shows that it supplies a real want. The Text-Book Committee have approved of its introduction for the Lower Secondary Classes into all the Recognised Schools in the Presidency; and it has already been prescribed as a Text-Book in most of the leading institutions here and elsewhere.

In issuing the third edition to meet the increasing demand for the book, I introduced illustrations for the better understanding of the fables. I take this opportunity of thanking my numerous friends and patrons who interested themselves in the book.

MADRAS
*1st January, 1904*

**K. GOPAUL RAU**

# PREFACE TO THE FOURTH EDITION

AT the kind suggestion of Mrs. E. A. Rhenius, Inspectress of Girls' Schools, Northern Circle, I have substituted *National Illustrations* in the present Edition, for the first two of the previous one. I take this opportunity of tendering my heartfelt thanks to Mrs. Rhenius for her invaluable help rendered to me. I hope this book with its improvements will be more useful in giving a touch of reality to the fables.

MADRAS
*1st January, 1905*

**K. Gopaul Rau**

---

# TO THE SEVENTH EDITION

WHAT with youthful curiosity to know how the work would be appreciated and what with the fear that the details might mar any chance of appreciation, I hid till today the fact that the work is my maiden attempt written in my early teens. That the book has been able to see the seventh print in a comparatively short period will by itself speak of its utility. My grateful thanks are due to the Director of Public Instruction, Madras, who has recently approved the use of the book in the Schools under Public Management, and to the Members of the defferent Taluk Boards and Municipalities — the latter including the Corporation of Madras—who extended their patronage to the book.

Earnestly hoping that the work will continue to have the same encouragement as heretofore,

I Remain, Dear Patrons and Readers,

4, Acharappan Lane
George Town
MADRAS. March 22, 1915

**Yours Gratefully**

**The Author**

శ్రీరస్తు

# విషయసూచిక

# CONTENTS


| విషయ సంఖ్య | విషయము | పుటసంఖ్య మూలము | లఘుటీక |
|---|---|---|---|
| I. | భూతదయ | | |
| | పావురము, చీమ. The Dove and the Ant. | 11 | 41 |
| II. | "లోకోభిన్నరుచిః" | | |
| | ముసలివాఁడు, కొడుకు, గాడిద | | |
| | The Old Man, His Son and Their Ass. | 13 | 42 |
| III. | పరోపకారము | | |
| | సింహము, ఎలుక. The Lion and the Mouse. | 17 | 44 |
| IV. | ముఖస్తుతి | | |
| | కాకి, నక్క. The Fox and the Crow. | 20 | 45 |
| V. | స్వతంత్రజీవనము | | |
| | కుక్క, తోఁడేలు. The Dog and the Wolf. | 23 | 47 |
| VI. | మాయోపాయము | | |
| | కోడి, నక్క. The Cock and the Fox. | 28 | 49 |
| VII. | విద్యాప్రయోజనము | | |
| | పిల్లి, నక్క. The Cat and the Fox. | 33 | 51 |
| VIII. | స్వార్జితము | | |
| | చీమ, ఈఁగ. The Ant and the Fly. | 36 | 53 |

శ్రీరస్తు

# ప్రార్థనాదికములు

ఎవ్వనిమహత్త్వమును దెల్పు సృష్టి? యెవఁడ
వాఙ్మనసగోచరుండు? సర్వజ్ఞుఁ డెవఁడు?
ఎవఁ డనాదిమధ్యాంతుఁడై యెసఁగు? నతఁడు
భూతనాథుండు జగములఁ బ్రోచువాఁడు. 1

క. మున్ను లగ్రీక్కున రచియిం
చె న్నీతికథాళి బుధులచిత్తము లలరన్
సన్నుతుఁ డీసపువొర; యం
దు న్నెఱయం గొన్ని నేఁ దెనుంగొనరింతున్. 2

తే. పాండితి యొకింత లేకయె బాల్యమున నె
వ్రాయ నుద్యమించితిఁ; గానఁ బండితులగు
ప్రౌఢులకు నాదుకవిత తప్పక రుచించు
వచ్చియును రాని పిల్లలపలుకు లట్లు. 3

శ్రీరస్తు

# నీతికథాసంగ్రహము

## I. భూతదయ



క. పలుభంగమ్ములకును దా
వలమై వలనొప్పు నొక్కపద్మాకరముం
దిలకించి తద్వినిర్మల
జల మానఁగ నొక్కచీమ చనె నతితృష చేఁ. 1

ఆ. అరిగి విమలసలిల మాస్వాదన మొనర్చి
కాలవశమువలన గాడ్పు వీవఁ
దరఁగనడుమఁ జిక్కి తత్తటాకమ్మునఁ
గొట్టుకొనుచునుండె బిట్టువగను. 2

తే. కూలధాత్రీరుహంబునఁ గూరుచున్న
పల్లటీ యొక్కఁ డది గని ప్రబలకృపను
దాని రక్షింప సమకట్టి ధరణిఁ బడిన
శాఖ నొకదాని వైచెను సరసియందు. 3

తే. స్వీయజీవావనార్థము విడువఁబడిన
కొమ్మ నారోహణము చేసి కొంతదిటవుఁ
బూని యెట్టులో వీచికానిహతిని
దటమునకుఁ జేరెఁ జీమ. పిమ్మటను వనికి, 4


తే. పులుఁగు వేఁటాడ నెమ్మది నెలమి మిగుల
మృగయుఁ డొక్కరుఁ డరుదెంచి మేదినీజ
శాఖ నున్న కపోతరాజంబు నేయఁ
గార్ముకంబున నొకసాయకంబు దొడిగి, 5

క. గుఱిచూచుచుండ దానిని
గుఱు తెఱిఁగి పిపీలికంబు గుఱుకొని మార్మో
ల్నెఱపన్ వ్యాధునిఁ గుట్టెను;
గుఱిచెడి యతఁడఱచెఁ దేలు గుట్టెనొ యనుచున్. 6

క. అన్నినదము విని భీతిలి
ము న్నున్నపలాశి వదలి మునుమున వేఱొం
డున్నతపాదపమున సా
ఖోన్నతి నివసించెఁ గలరవోత్తమ మెలమిన్. 7

తే. జాలపోరామిఁ గన్గొని సౌర్వ్యలేక
సాధ్య మైనంతయుపకృతి సలుపువానిఁ
గొండవంటివిపత్తు వైకొనిన నదియు
బెండువలెఁ దూలిపోవును విస్మయముగ. 8

## II. "లోకోభిన్నరుచిః"



తే. గ్రాసమున కేమి లేమి ఖరమ్ము నమ్మ
కొనఁ దలఁచి వృద్ధుఁ డొక్కఁడు కొడుకుఁ గూడి
పొంత జరగెడుసంతకుఁ బోవుచుండె;
లేబరము గాదె ద్రవ్యము లేనిబ్రతుకు? 9

క. చనుచుండ మార్గమధ్యం
బున వా, రచ్చోట నీరమును జేఁదెడి యా
వనవతులు గొంద అది క
న్గొని తమలోఁదాము చెప్పికొని రీరీతిన్. 10

ఆ. "అమ్మలక్కలార, యాశ్చర్య! మాశ్చర్య!!
మిట్టి తెల్విమాలినట్టివార
లుందురోటు భూమియందు! మీ రెపుడైనఁ
గన్నవారె? కాక విన్నవారె? 11

క. చూడరె యల్లదె క్రొవ్విన
గాడిద తమతోడ నుండఁగా నెక్కక కా
ల్నడుచుకొని యెండం గడు
మాఁడుచుఁ జనుచున్న వారు మానినులారా!" 12

క. అనుచున్ ముక్కున వ్రేలిడు
కొని యద్భుతపడుచు మిగులఁ గొమిరెలు తమ యా
వనమదమునఁ బరియాచక
మును గావించుటయు, వృద్ధపురుషుం డంతన్, 13

తే. అధికలజ్జాభరావనతాస్యుఁ డగుచు
రాసభమ్ముపై నధిష్ఠింపఁజేసి తనదు
కూర్మికుఱ్ఱను, వెన్నంటి యోర్మిమీఱ
నడవఁగఁదొడంగె నడుగులు తడఁబడంగ. 14

క. పిదప నొకవృద్ధజనచయ
మెదురుగ విచ్చేసి యెటకొ యేఁగుచు, నట స
మ్ముసలిపాట్లు విలోకిం
చి దరిం గనరానికింకఁ జెంది యెడందన్, 15

తే. "కన్నవాఁ డని యణుమాత్ర మెన్నఁబోక
యకట! తా గార్దభముమీఁద నధివసించి
తండ్రి నడపించుచుండె నీతండు కనరె
కాఁడు తనుజుండు దనుజుండు గాని వీఁడు. 16

తే. కంటిరే చిత్ర మీకలికాలమహిమ!
యిట్టిదుర్ణయములను మున్నెపుడుఁ గనము;

చెట్టు చెఱుకాలమునఁ గాదె పుట్టుఁ గుక్క
మూతిపిందియ?" లని డెందమునఁ దలంచి, 17

తే. "ఓమరాత్మక! ఘస్మర! యోరిజాల్మ!
కంఠకావరమున నీవు కన్నుగనవు;
తల్లిదండ్రుల దైవంబు లెల్లరకును,
వారికన్నను మాన్యు లెవ్వారు గలరు? 18

ఆ. అక్క టకట! వేఁగ ముక్కాలిముసలి నె
క్కించఁ దగవుగాదె యింకనైన?
ప్రుక్కియున్నవాఁడు; చూడవో? కఠినాత్ముఁ
డవో? వివేకరహితుఁడవో? కుమార!" 19

క. అని నిందలించి వెడలుట
యును, వృద్ధు తనూజు డించి యొయ్యన నారో
హణమాచరించెఁ; బిమ్మటఁ
గని యొకమాణవ్యు మిట్లు కనలి వచించెన్. 20

తే. "కన్ను దెఱవని పసికూనఁ గండ్లు ముండ్లు
నాక ప్రేముడి సుంతైన లేక కాళ్లు
బురబురనుబొక్క నడపింపఁబూని తిపుడు;
ముదిమిచే మది చెదరంగఁబోలు నీకు. 21

క. కడుపునఁ గన్నకుమారుని
వడివడి నడపించి ఖరముపై నెక్కఁగ నీ
యెడ నీయెడ యెటు దాఁకెను?
జడమతి! యింతైన వలదె సాకత? మకటా!" 22

క. అంచుఁ దూఱఁగ నొదల
వాంచి నిజాత్మజుని రాసభమువీఁదికి నె
క్కించుకొనె; నంత నొకనర
సంచయ మభిముఖముగాఁగఁ జనుదెంచి యనున్. 23

ఆ. "శుష్కగార్దభమును నిష్కారణంబుగా
బాధపెట్టి ప్రాణవాయువులను
దీయ భావ్యమగునె? దిగుఁడు వైళమ."యని
హాస్యమునకు మగుడ ననియె నిట్లు. 24

తే. "తగఁ 'బరోపకారార్థ మిదం శరీర'
మన్నలోకోక్తి, యీచిక్కియున్నగాడ్ద
నెక్కి బాధించుకన్న మీరే ఖరంబు
నెత్తుకొనిపోవు టెంతయు నుత్తమంబు." 25

తే. నావుడు న్వార లవరోహణంబొనర్చి
ఖరపదచతుష్టయంబును గలయఁ గట్టి
పొనర నొకకొయ్య తన్మధ్యమునను దూర్చి
మోయఁదొణఁగిరి నల్వు రాహా యనంగ. 26

క. అంతట బాటం జెన్నగు
నంతెనపై నేఁగుచుండ వా, రాశ్చర్య
స్వాంతులయి కొంద ఱఱచుచు
వింతగఁ జప్పటలుగొట్ట, వెంటనె ఖరమున్, 27

ఆ. ఆ కడిందినాదు నాలకించి బెదరి
కాళ్లు నిగుడఁదన్ని కట్లు ద్రెంచు


కొని బిరానఁ గ్రిందఁ దనరెడికాల్వలోఁ
బడి నశించె వృద్ధు వగలఁ బొగుల. 28

ఆ. అంత నంతఁ గని యనంతచింతాక్రాంతుఁ
డై సుతద్వితీయుఁడై స్వబుద్ధి
హీనతకును మిగుల నేడ్చుచు వచ్చిన
దారిఁబట్టి పోయెఁ దరలి ముసలి. 29

ఆ. అందఱు కనుకూల మగుప్రవర్తన మసా
ధ్యంబు; దానికొఱకు నాస చనదు.
ఎల్లవారిఁ దనుపు నెవఁడు? 'లోకో భిన్న
రుచి' యనంగ వినమె యచలయందు? 30

---

## III. పరోపకారము



తే. గ్రీష్మమందుఁ బిపాసతో గీము వెడలి
సలిలము, లభింప మిగుల దవ్వులను, గ్రోలి
యొకకుజచ్ఛాయ శ్రమవాయ నొదిఁగి పండె
ఘోరవనసీమ నొక్కకంఠీరవంబు. 31

క. చెంగట శయనించిన యా
సింగముఁ గన కొక్కె యెలుక చెలఁగాడు చటన్
జెంగునఁ బైఁబడి నిద్రా
భంగము గావింప, హరియుఁ బటుకోపమునన్, 32

తే. పండ్లు పటపటఁ గొఱుకుచు బహుళశవహ్ని
కణము లురుల విలోకించి కరుణమాలి
దాని సమయింప సమకట్టఁ, దలఁకుఁ జెంది
యిట్టు లనె మూషికము దైన్య ముట్టిపడఁగ. 33

క. "నేరిచియో నేరకయో
నేరము మీయెడల నిపుడు నేఁ జేసితి, మి
మ్మే రక్షణ వేఁడితి, నిఁక
నేరీతిం జూచెదరో మృగేశ్వర! కరుణన్? 34

తే. కనవు మెసవెడు నొకకీటకంబుమీఁద
సప్తవారాసు లింకింపఁ జాలినట్టి
సూర్యుఁడే తన వేఁడిమిఁ జూపునెడల
నింక దానికి రక్షకు లెవరు గలరు? 35

తే. వారణవితానకుంభవిదారణప్ర
భూతభూరియశోహేతుభూతమైన
భద్రనఖరాళి మాదృశక్షుద్రజంతు
రక్తమలినీకృతముఁజేయ యుక్తమగునె? 36

క. తలిదండ్రులు కడువృద్ధులు,
చెలి యిలు నవరింప లేదు, శిశువులు కొమరుల్,

వెలిబొబ్బమోకము! వారిం
దలఁచియయినఁ బ్రాణములను దయసేయఁగదే." 37

క. అని పలుతెఱఁగులఁ బ్రార్థిం
చినఁ, జిఱునగ వొదవ నపుడు సింగం బెలుకం
గని కరముం గనికరమునఁ
జను మని సెలవిచ్చి తననికాంతముఁ జొచ్చెన్. 38

ఆ. అంతఁ గొన్ని నాళ్లకయ్యరణ్యమునఁ గ
వ్యాధుఁ డొక్కరుండు పన్ని యురుల
నరుగ, నందుఁ జిక్కె హర్యక్ష మక్కట!
విధి నతిక్రమింప విధికిఁ దరమె? 39

ఆ. వలను దగిలి యట్లు వగలను బొగులుచు
దానిఁ ద్రెంపఁ గడఁగి తనకు వశము
గామి దుఃఖమునను గర్జ సల్ప నహార్య
బిలతతిప్రతిధ్వనులు చెలంగ. 40

తే. అట్లు గర్జన మొనరింప నాలకించి
పూర్వపరిచయమునఁ జేసి పోల్చి యెలుక
"ప్రాణదానంబు చేసినబలియుఁ డేల
గుట్టుచెడి యిట్లు బిట్టుగఁ గుందనయ్యె?" 41


క. అని యాలోచించుచుఁ జని
చని వాగురఁ జిక్కి పొక్కు స్వప్రాణదునిన్
గని కదిసి యూఱడించుచుఁ
దనదుకృతజ్ఞతను దెలుపుతఱి, మూషకమున్, 42

తే. "మిత్రరత్నమ ! తడవేల? మృగయుఁ డదిగో
చూడు ! చూడుము !! లయకాలకాలుఁడనఁగ
బడియ నొకదానిఁ గైకొని వడి మదీయ
జీవమును దీయ వచ్చెడిఁ బ్రోవఁగదవె."

క. అని కేసరి ప్రార్థించుట
యును, నిజఖరదంతపంక్తి నుందురు వురులన్
దునియలొనరించె; నప్పుడు
చనె సింహాఖువు లమేయసంతోషమునన్.

తే. అధిపులకు నల్పులదియు సాహాయ్య మొకటఁ
గలుగుట విరుద్ధకార్యము కాదు; గాన
నధిపుల మటంచు గర్వింప కందఱకును
సమత నుపకృతిసేయుట చాల లెస్స.

## IV. ముఖస్తుతి



క. అంగద నొకవాయసకుల
పుంగవ మెంతయును బాధపొందుచు నెటనో

డొంగిలి యొకపలశకల
మ్మెం గూర్చుండెను సమీపభూరుహశాఖన్. 46

ఆ. కూరుచుండి దానిఁ గుడువఁ బ్రయత్నింపఁ
గ్రోష్టు వొకఁడు చూచి కుటిలవృత్తి
నాకుణమ్మునందఁ యది గిలు బాడఁ జి
త్తమ్మునం దలంచి తరువు దరిసి. 47

తే. చిన్నిపూఁదేనెపూఁత పూసినకటారి
చందమున గోముఖవ్యాఘ్రసరణి వెలికి
నమృత మొలుకంగ లోన విషము చెలంగఁ
గరటకులశేఖరంబు నీగతి నుతించె. 48

క. "ఎన్నాళ్ళ కబ్బెఁ గనుఁగొనఁ
గన్నార మదీయహితునిఁ గమనీయగుణున్
ము న్నెను నోఁచి దాఁచిన
పున్నియపుంగసిని నాదు పురుషార్థంబున్. 49

తే. మిత్రమా! నీకుఁ దావకమిత్రులకును
విందులకు నెల్ల సౌఖ్యంబె? విందు గలిగె
నేఁడు నయనేంద్రియములకు; నీదుదర్శ
నమున ధన్యత నొఁదెను నాభవంబు. 50

క. సెలువను బేర్కొన నేటికిఁ
జిలువలదొరయును భవద్రుచిరతాగరిమన్
బలుక నసమర్థుఁ డనఁగను?
గలకాలము బ్రతుకునట్టి కాకులజెట్టీ! 51

క. హరినీల చక్రయుగ ని
ర్జరనాథకృపాణ ధార్తరాష్ట్రంబులతో
సరియై నెగడు భవత్తను
వరనయన త్రోటి గమన వైభవ మరయన్. 52

తే. సఖుఁడ! భవదీయసౌందర్యసౌకుమార్య
సౌష్ఠవంబులు గాంచి నాస్వాంత మిపుడు
కొలఁది మించినహర్షాబ్ధి గ్రుంకి తనివి
యనెడితలమును గానకున్నది యొకింత. 53

క. అక్కజ మగునీవిభవము
చక్కఁదనంబుననె కాదు; సంగీతములో
నక్కమలజసుతుఁడైనను
నిక్కము నిను గెలువ నేర్చునే యెన్నటికిన్ ? 54

తే. ప్రాణమిత్ర! నీ వెలుఁగెత్తినంతమాత్రఁ
జివుకుమ్రాఁకులు సైతముఁ జివురువట్టుఁ;
గార్యభంగము కాదేని కరుణఁజేసి
సలుపు మొకసారి కర్ణరసాయనంబు." 55

తే. అని ముఖస్తుతి యొనరింప నవ్వెడంగు
నక్కటక్కుల నెఱుఁగక మిక్కుటముగ
సంతసంపడి నిజగానసరణి వినిచి
దాన నలఘుతరఖ్యాతిఁ దనరఁ దలఁచి. 56

ఆ. 'కావుకావు' మనుచుఁ గ్రవ్యఖండము జాఱి
పడియెఁ బుడమి; దానిఁ బడసి యడరి
భూరిమాయు వపుడు చేరి నివ్వెఱఁబాటు
చెంది యున్న దీర్ఘజీవి ననియె. 57


క. "ఓయొంటికంటివిహగమ!
నీయెడ నాకున్నపనులు నెఱవేఱెను, నేఁ
బోయెద, శ్రమపడవల దిఁక,
నీయొద్దనె దాఁచుకొమ్ము నీ గానమ్మున్." 58

క. అని జంబుకంబు చనుటయుఁ,
దనదురదృష్టమును మదిని దలపోయుచుఁ జిం
తను జెంది గతపరాభవ
మునుగూఱ్చి యేఁగెఁ గాకము న్నెలవునకున్. 59

తే. కార్యనిర్వాహణార్థము కలుషమతులు
కొంద ఱిచ్చకముల నాడుచుందు రవని,
వారి నమ్మినఁ జేటొప్పు టవారి మూఁఢ;
స్తోత్రపాఠకు లరయ శత్రువులు గారె? 60

---

## V. స్వతంత్రజీవనము



వృక మొకఁడు విపినమందు దొ
రకమిం దగు మేఁత యొక్క రాత్రిఁ బయనమై

నికటపురిఁ జేరి యచ్చోట
నొకపెంపుడు వేఁపి దిరుగుచుండం గనియెన్. 61

క. కని, చని సామీప్యమునకుఁ,
బ్రణమిల్లి, యెఱుంగఁ జేసి బంధుత్వంబున్
దనదానిఁ, గుశల మారసి,
యనె నీచందానఁ గుర్కురాన్వయమణికిన్. 62

క. "హితమణి ! నీ వారోగ్య
స్థితి నున్నటు లెంతు, నొడలిచేవను జూపో
న్నతి నిన్నుఁ బోనివారలు
వెతకిన మనలోన లేరు వ్రేలిడి చూపన్. 63

క. నాకంటె మంచిదశయం
దో కాలేయకమ ! యెట్టు లుండఁగలిగితో
యాకతము న్వచియింపవె
సాకల్యంబుగను, విందు సంతోషముగన్. 64

ఆ. నన్ను నేన తెల్పుకొన్నచో నాత్మస్తు
తిగను దోఁచుఁ గాని తెగువఁ జేసి
పాడుపొట్ట నేదఁ బడరానిపాట్లను
బొందుచుందు సందుగొందులందు. 65

తే. అహారహంబును నీకన్న నధికముగను
బదిమడుంగులు నేఁ గస్తి పడుదు కాని
కడుపు నిండక లేశ మాఁకటను డస్సి
చావునకు సిద్ధమైతిని సంగడీఁడ !" 66

ఆ. అనుడు సారమేయ మను "నస్మదుద్యోగ
మునకు నీవు నియ్యకొనియెదేని
నిరుజీవనంబు నెఱపెద వమితసౌ
ఖ్యముగఁ జింత యింతయైన లేక." 67

క. అనవుడుఁ గోకం బను "నీ
వొనరుచు నుద్యోగ మెట్టిదో నా కనుకం
పను వచియింపవె; యా తెఱఁ
గున నేనుఁ జరింతు." ననుడుఁ గుర్కుర మనియెన్. 68

క. మఱియేమి లేదు సఖ ! త
స్కరులను జోరనీక యరయఁజాలెదవటె యే
మఱుపాటు లేక రాత్రుల
దొరయింటిని గీ డొకింత దొడరకయుండన్?" 69

క. నా విని "పని యింతియకద
దేవా ! మత్ప్రస్తుతస్థితి నిరంతరదుః
ఖావహమై కనుపట్టెడిఁ,
గావున నేదైనఁ గౌతుకమున నొనర్తున్. 70

క. జడికిని గఱువలి కోరిచి
కడునిడుమలఁ బడుటకంటెఁ గడుపునకై, యిం
పడర గృహంబున వేళకుఁ
గుడిచిన నోగిరము, సుఖము గూడునుగాదే?" 71

క. ఈహామృగ మిటు లన "సం
దేహమె దానికి? హితోపదేశము విని నా

తో హాయిగ రమ్మిఁక నీ
గేహముపైఁ దగుల మూడ్చి; క్లేశము వాయున్." 72

క. అని శునకము వాకొన నం
దున కౌనని యిచ్చగించెఁ దోఁడేలవి రెం
డును గూడి పెరఁటిలోఁ దిరు
గునదన వృక మిట్లు కుక్కఁగూర్చి వచించున్. 73

క. "అయ్యా! మీకంధరమున
నెయ్యది యో తేజరిల్లు హేలాగతిఁ; దా
నయ్యెడ నుండుటకుం గత
మెయ్యది? తన్నామధేయ మెయ్యది?" యనుడున్. 74

క. కట్టలుక నేరినైనను
బట్టి కఱతు ననెడిభీతిఁ బవలంతయు న
న్నట్టి నిశయందుఁ గావలి
పెట్టుదురు గృహాంగణమున విప్పి వయస్యా! 75

తే. హాయిగా నేను నిద్రించునట్టిదివస
కాలమున నన్ను గొల్సుచేఁ గట్టుకొఱకుఁ
గట్టి రేపట్టెడను నాదుకంఠమందుఁ;
గంటివే మిత్ర! దీనిచక్కఁదనంబు? 76

క. తేపులు నను బంధించిన
మాపులు విడిచెదరు; గాన మన్మానసవాం
ఛాపరతంత్రుఁడ నై యీ
యాపట్లన కెల్లకడల కరుగుదు వేడ్కన్. 77

క. మామకసుఖ మాలింపుము
తా మాంసము దినుచు నందుఁ దనరెడునెమ్మిల్
ప్రేమమెయి నోటి కిచ్చు స
ఖా! మద్యజమానుఁ డాత్మహస్తాబ్జమునన్. 78

క. మనుగుడుపుఁ బెండ్లికొమరుని
యనువున నగ్గనుచు నింటియందలివార
ల్గనికరము పెంపుమైఁ బస
దన మిత్తురు తాము తినుపదార్థములెల్లన్. 79

క. విన్నాఁడవు నాసౌఖ్యముఁ
గన్నాఁడవు నాశరీరగరిమంబును న
న్వెన్నాఁడ సమ్మతంపడి
యున్నాఁడవె? శంకమాలి యోచెలికాఁడా!" 80

క. అనుచు మృగదంశకము ప
ల్కిన నయ్యది యెల్ల నాలకించి యనిష్టం
బును దెలుపువదనమున వా
కొని యిట్లు నికాయమునకుఁ గోకము చనియెన్. 81

క. "మోసము గాకయె చెప్పితి,
నీసౌఖ్యము నునిచికొమ్ము నీయొద్దనె, నే
నాసవడ స్వేచ్ఛ యొదవని
చో సామ్రాజ్యమునకైన శునకవరేణ్యా! 82

ఆ. కాన నీదువెంట రా నిచ్చ లేదు ర
వ్వంతయును, క్షమింపు మయ్య శ్రమకుఁ;

బోయి స్వేచ్ఛ నుండు నాయగారమునందు
నెల వోసంగదేనిఁ జెలిమికాఁడ!" 83

తే. అన్యులకు విక్రయించి నిజాంగకంబు
నయ్య మీపుణ్య మనుచుఁ బాయసము దినుట
కంటె నిరవగ్రహముగఁ దాఁ గలకొలంది
గంజినీ ద్రావుచుంటయె కడు సుఖంబు. 84

---

## VI. మాయోపాయము



క. పటుతర శాఖాయత ము
త్కటపల్లవపర్ణశోభితము ఫలయుత మా
కుటము నొకదానిఁ గని కు
క్కుట మొక్కటి దానిమీఁదఁ గూర్చుండెఁ దమిన్. 85

ఆ. కూరుచుండి యట్లు "కొక్కరోకో" యని
కూయ, దాని వినుదోయిఁ బెట్టి

యమరె గ్రాస మనుచు నందంద చెఱలాడు
ఫేరవం బొకండు చేర వచ్చి, 86

క. చరణాయుధమును గన్గొని
ధరణీజమందున్న కతనఁ దనతలపోఁతల్
కొఱగామి వగచి మోసపు
టురులం బడఁద్రోయ నెంచి యొగి నిట్లనియెన్. 87

తే. "మిత్రమానసశతపత్రమిత్ర! నిన్ను,
నిన్ను నాప్రాణములకన్న మిన్నయైన
వాని, వీక్షించుకల్మి సంప్రాప్తమగుట
నేఁడుగా పర్వదివసంబు నేత్రములకు! 88

ఆ. అందరాని తావునందలినీయున్కిఁ
గలవు తీఱ నిన్నుఁ గౌఁగిలించు
కొని యమందసుఖము ననుభవింపఁగ నాకుఁ
బ్రాప్తి లేకపోయె ననుఁగుసకుఁడ! 89

క. కనుక మహీరుహామును డిగి
చనుదెంచి మదీయవాంఛ సాఫల్యముగా
నొనరింపవె హితరత్నమ!"
యనవుడుఁ గృకవాకురాజ మనె నీభంగిన్. 90

క. "దరిసించుటచే మిమ్ముల
నిరుపమకౌతుకమహాబ్ధినిర్మగ్నుఁడ నై
చరితార్థుఁడ నైతి; నిఁకన్
ధరణీస్థలి నన్నుఁబోనిధన్యులు గలరే? 91

క. దొరలేని కూర్మి నాయెడ
వఱలుట నే నెఱుఁగనే భవద్భావమునన్?
గరుణార్ణవు లవుటను దే
వర యాదరమార సాఁకవచ్చును నన్నున్. 92

క. మడియుంచి యితరమృగములు
కడుపార భుజించు నన్నుఁ; గావున నోసం
గడికాఁడా! రానోపను,
గడుపున లేనట్టి ప్రేమ కౌఁగిటఁ గలదే? 93

తే. కాన నారామి నెన్నక కరుణఁజూడ
వేఁడుకొనియెద.” నా విని యీడులేని
కల్లప్రేముడి బయటికి వెల్లివిరియఁ
బలికె నల్లన నిమ్మాడ్కి వంచకంబు. 94

ఆ. “సఖుఁడ! లేనిపోనిసందేహముల మాన
సంబునందుఁ బెంచి సాజమైన
స్నేహబంధములను జెండాడ నెంచితే?
చింత లేదె చిన్నమంత యైన? 95

క. రమ్మికఁ గ్రిందికి నీదుభ
యమ్ము న్విడనాడి, మృగచయమ్మునకు విహం
గమ్ములకు సంధి కుదిరెను
[illegible]జు, మ్మది తెల్పెదను దాౖమచూడవరేణ్యా! 96

ఆ. చెలిమికాఁడ! వినుము క్షీరోదకన్యాయ
మునను గలసి మెలసి కనరులేని

మైకమత్య మూని యందఱు సోదర
భావమున మెలంగి ప్రబలుటకును, 97

తే. అలఁతు లెవరేని హృత్స్ఫుటమ్ములను రగులు
పూర్వవైరమ్ములను దలపోసికొనుచు
వక్రమతి నీవిధాన మతిక్రమింప
దండ మొందుటకును, నిబంధనము జరిగె. 98

తే. చూడఁ జోద్యమయ్యెడిఁ దామ్రచూడవర్య!
యెఱుఁగవే నీవు చాటింప నిన్నిమార్లు
సంధివృత్తాంత?" మనుచు నాశ్చర్య మభిన
యింపఁ దొడఁగెను గనుచు నిలింపవీథి. 99

క. కనుఁగొని యాటక్కఱి లె
క్కనుగొన కెటులైన జంబుకంబును దనచెం
తను బాసి పోవునట్టులు
పొనరింపఁ దలంచి కోడిపుంజు బిరాన౯. 100

ఆ. వింతమొగపుగుంపు వెఱ యెడందను నింపు
చున్నయట్లు దవ్వునుండి, చూడఁ
జాగె నొక్కప్రక్క; జంబుక మటఁ గల
రూపు దెలియ దానిరూపుఁ జూచి, 101

ఆ. "ఏమిచిత్రములను వీక్షించె దిప్పు డా
దిశ? విశేష మున్న విశదముగను
దెల్పు." మనుడు మెట్టవాల్పిట్ట యిట్లనుఁ
"జిత్ర మేమి లేదు చెలిమికాఁడ! 102

క. మన కెలనికి వేఁపులగుమి
యనిలత్వర వచ్చుచున్న యది యేమిటికో!"
యనుడు సృగాలము భీతి
న్గొని, తటతట గొట్టుకొనఁగ గుండెలు, వల్కెన్. 103

క. "సెల విడి పంపవె, యిచట
న్నిలువఁగరా దొక్కయర్థనిమిత్తం బైనన్
జెలికాఁడ! పోదు." ననుచు బ
యలుదేఱఁగ, నీగతిఁ జరణాయుధ మనియెన్. 104

ఆ. "తాళు! తాళు! మింతతత్తఱపా టేల?
సర్వజంతుతతికి సంధి కలిగె
నంటి విపుడ కాదె? హా! యింతలోననె
జాగిలంబు లనిన జంకె దేల? 105

క. ఆశునకానీకంబు ప్ర
వేశించెడిదనుక నిలుము వెఱపేది, సృగా
లేశ! త్వదన్యోన్యసమా
వేశము నీక్షించి నీయభీష్టము దీర్తున్." 106

క. అని కోడి వేఁడికొన "నిలు
వను, వినియెను లేదొ సంధివార్తాతతి నిం
కను శ్వానము, లెవ రెఱుఁగుదు?"
రని పిక్కబలంబు చూపె నవ్వాలఁడు వడిన్. 107

తే. మోసములు చేసి కొంపలు ముంపఁ జేరు
మోసిన మహాత్ము లనుకంపఁజేసి పోలె
నారయుచునుంద్రు కుశలంబు; వారియెడల
ఋజుపథంబున నెపుడు వర్తింపఁ జనదు.

---

## VII. విద్యాప్రయోజనము



తే. కాంచి యొకవంచకము, నాచరించి వంద
నంబు నత్యర్థభక్తి మనంబునందుఁ
దేజరిల, నొక్కమార్జాలరాజ మమిత
వినయపూర్వకముగ నిట్లు విన్నవించు. 109

తే. ఆర్య! తావకదర్శనప్రాప్తివలనఁ
గాంచినాఁడను గన్నులు గలఫలంబు,
పండె మత్పురార్జితపుణ్యఫలము నేఁడు
పృథ్వి నన్నుఁబోని సుకృతి యెందేనిఁ గలఁడె? 110

ఆ. అఖిలవిద్యలందు నద్వితీయులరు మీ,
రలఘుశేముషీబృహస్పతులరు;
భవదనుగ్రహమునఁ బండితులైరి పె
క్కండ్రు; మిము నుతింపఁగలఁ డెవండు? 111

క. మీ చరణసేవ సేయుట
కై చనుదెంచితి, శ్రమంబు ననుకంపమెయిన్
సైఁచి ననుం దమశిష్యుని
ధీచణు నొనరింపవే సుధీనుతచరితా! 112

క. పామరుఁడ నైన భవదీ
యామేయదయాసమృద్ధి నొనన మీరల్
నేమమునం జదివెద న
య్యా! మద్గురుభక్తి కెల్ల రచ్చెరువడఁగన్." 113

క. నావుడు సృగాల మిట్లను
"నీవినిచిననాఁడుప్రజ్ఞ నిక్కము, తనిసెన్
భావము నీయోగ్యతఁ గని,
కావలసినయుక్తు లెల్లఁ గఱపెద నీకున్. 114

తే. అఖిలతంత్రములందు నాయంతవానిఁ
జేసెదఁ గుమార! నీ కింత చింత యేల?
యింతవఱ కేమి నేర్చితో, యింక నేమి
కఱచెదో, మేము ముందుగ నెఱుఁగవలయు." 115

క. అనవుడు బిడాల మిట్లను
"సనఘా! నే నెంతవాఁడ? నారయ నానే

ర్చిన దెంత? నైన, భవదా
జ్ఞను దాఁటం జనునె? సాహసం బొనరింతున్. 116

ఆ. వేఁటవేఁపిగములు వెన్నాడునప్పుడు
సరకుగొనక వాని, క్షణములోన
వృక్ష మెక్కి ప్రాణరక్షణంబును జేసి
కొనఁగలాఁడ నేను గురువరేణ్య!" 117

క. అని "యింతియ నా తెలిసిన"
దన "నిన్నుం జూడ జాలి యగుచున్నది, నీ
వనయంబును నావెనువెం
టనె యుండు, మభీప్సితం బొడంగూడు వడిన్. 118

క. కను మొగిచి తెఱచునంతనె
కనుఁగొన నగు వేనవేలుగను దంత్రములన్;
గనుకఁ బ్రియశిష్య! వానిని
గనుగలిగి గ్రహింపు" మని సృగాలము నొడివెన్. 119

క. గురుశిష్యు లీక్రియఁ బర
స్పరసంభాషల నొనర్చు సమయమ్మునఁ గు
ర్కురములతో నచ్చోటి కొక
దొర మృగయావిహృతి నెఱప దొరఁకొని వచ్చెన్. 120

తే. వానితోడి వేఁపులఁ గాంచి పరిసరావ
నీరుహారోహణంబున నేర్పు మెఱయఁ
దనదునసువులఁ గాపాడుకొనె బిడాల;
మారయ న్నేరిచినవిద్య వ్యర్థ మగునె? 121

తే. అన్ని బీరము ల్వాచియించె నంతెకాని
సమయవిస్ఫూర్తి లేక చిత్తము కలంగి
శునకములవాతఁ బడి కెడసెను సృగాల;
మింతెకా డాంబికులగతి యెంచి చూడ! 122

తే. అక్కఱకురాని విద్యాసహస్ర మేల?
కలితఫలదాయివిద్య యొక్కటియె చాలుఁ;
బరిమళవిహీనకింశుకప్రసవకోటి
కంటె వలచుగులాబి యొక్కటియ మేలు. 123

## VIII. స్వార్జితము



క. ఈక్షితి నెవ్వరిజీవన
మక్షీణసుఖాస్పదంబొ యనువిషయమునన్
మక్షికకుం జీమకు ము
న్నక్షరతర్కం బొకానొకప్పుడు గలిగెన్. 124

తే. అంత నాకీటములకు సిద్ధాంతపూర్వ
పక్షపూర్వకవాదంబు పరఁగుతఱిని
ముందునకు వచ్చి తా జయమొందఁ గోరి
యిట్టు లనెఁ జర్వణ కడిందిపట్టుదలను. 125

ఆ. "నాదునై భవంబు నగభేదిని హసించు,
నాదుజీవనంబు మోదదంబు ;
నాదుజీవనంబునకు సాటి నాజీవ
నంబు దక్కఁ దదితరంబు లేదు. 126

తే. దినదినము దేవునికి నివేదన మొనర్ప
భక్తిమైఁ జేసి యుంచునపారమధుర
రససమంచితాఖిలపదార్థముల వ్రాలి
సామికంటెను ముందు నిచ్చలు భుజింతు. 127

క. ఒరు లరుగరాని యంతః
పురముల కే నేఁగి లోనిపూఁబోణులసుం
దరపేశలకటతటముల
నిరతము ముద్దాడుచుందు నెక్కొను వేడ్కన్. 128

తే. అనిశము నవర్ఘ్యసర్వాంసహాతలేశ
శీర్షభూషణమకుటాగ్రసీమలందు
స్వైతమును జిత్తవృత్తిని సంచరింతు
ననఁగఁ, దన్మందిరవిహార మనఁగ నెంత? 129

తే. అమితపావనదేవాలయముల కేఁగి
మానితస్వర్ణవిగ్రహమస్తకాగ్ర

మానవార్పితమాలావితానలలిత
సూననిష్యందమకరంద మానుచుండు. 130

క. పలుపలుకు లేల? విను మే
నలసట సుంతైన లేక యసమానసుఖం
బుల నొందుదుఁ; దత్సమములు
కలనైనం గలవె నీకుఁ గాఁజెయవడిన౯?" 131

క. అని తనయాధిక్యంబును
వినిపింపఁగ నాలకించి విసపుంజిఱున
వ్వొనయఁ దన నెమ్మొగమ్మున
నని సీవిధమునఁ బిపీలికాగ్రణి కడఁక౯. 132

ఆ. "చాలుఁ! జాలు! నింకఁ జాలింపవచ్చు నీ
చదువులెల్ల; సిగ్గుఁ జంపి వెడఁగ!
యిట్లు వదర నౌనె? యిది యెవ్వరైనను
విన్న నగుదు రనెడి వెఱపు వలదె? 133

క. నిను బొట్టు పెట్టి పిలిచిన
విని గొప్పగ నెంచవచ్చు విందుల నీచె
ప్పినవానిఁ; గాని యీపిలు
వని పేరంటంబు నవ్వుఁబా టగుఁ గాదే? 134

తే. అఖిలసౌఖ్యాళి నే ననాయాసముగను
బొందుచుండెద నని నీవు పొంగుచుందు;
గడన సేయక యనుకూలకాల మెల్ల
వ్యర్థముగఁ బుచ్చి జడిఁ గష్టపడెద వీవు. 135

తే. యుక్తసమయంబునందు నే నొడలు వంచి
కూడఁ బెట్టినకొలుచును గుడుచుచుందు
గవని దాఁటక జడిని లాఁగను యథేచ్ఛ
నిట్టుపాసంబు సల్పక నిన్నుఁబోలె. 136

తే. ఎఱనుగొని నిన్న నింటి కే నేఁగుచుండ
దారినడుమను నీబంధువార మెల్లఁ
గుల్లి నీళులు కాఱెడి కుక్కయొఱచి
మెక్కుచుండెను గడుపార మేఁత లేక. 137

ఆ. అందలమున నెక్కి యాదివారంబున
సోమవారమునను జోలెవేయు
నీదుసౌఖ్య మరయ నిజ మనన్యప్రాప్య;
మట్టిసుఖము పగర కైన వలదు. 138

ఆ. కాన నింక బుద్ధి గలిగి యసామాన్య
మైనసుఖము తేరగా నజస్ర
మనుభవింతు నని స్మయంబు నొందక ముందు
బ్రతుకు తెరువు చూచి బ్రదుకు." మనియె. 139

తే. పుడమి న్యాయము దప్పక యొడలు వంచి
పాటుపడి విత్త మార్జించువార లొకరె
పరమసౌఖ్యంబులను దాము పడయఁగలరు;
అన్యభాగ్యోపజీవుల కది హుళిక్కి. 140

తేటగీతి

శ్రీభరద్వాజగోత్రవర్ధిష్ణు

కాళ్ళకూరివంశపయోర్ణవకువలయాప్త

రాజయామాత్య

గోపాలరాయరచితమైన

నీతికథాసంగ్రహంబు

ముగిసె

శ్రీరస్తు

# నీతికథాసంగ్రహము

## లఘుటీక

---

## I. భ్రాతదయ

1. పలుభంగమ్ములు=పెక్కుఅలలు. తావలము=ఊనికిపట్టు. వలనొప్పు=అందమగు. పద్మాకరము=కొలను. తిలకించు=చూచు. అను=త్రాగు. అతితృష=అధికదాహము, దప్పి.

నానార్థములు.—భంగము=అల, అంతరాయము. పద్మము=తామర; పద్మ=లక్ష్మి.

2. ఆస్వాదనమొనర్చు—ఆస్వాదించు=త్రాగు. కాలవశము=విధి, ప్రారబ్ధము. తరఁగ=అల. బిట్టు=మిక్కిలి. వగ=విచారము, చింత.

3. కూలధాత్రీరుహము = (ఆకొలని) గట్టుమీఁది చెట్టు. పల్లటీ=పావురము. సమకట్టు=యత్నించు.

4. స్వీయజీవావనార్థము=తన ప్రాణములను కాపాడుకొఱకు. ఆరోహణముచేయు=ఎక్కు. దిటవు=ధైర్యము. వీచికానిహతి=అలలచే కొట్టఁబడుట, అలలదెబ్బ.

5. మృగయుఁడు=వేఁటకాఁడు. పులుఁగు=పక్షి. మేదినీజశాఖ=చెట్టుకొమ్మ. కపోతరాజంబు=శ్రేష్ఠమైన పావురము. కార్ముకంబు=విల్లు. సాయకంబు = బాణము.

6. పిపీలికంబు = చీమ. గఱుకొను = యత్నించు. వ్యాధుఁడు=వేఁటకాఁడు.

7. నినదము=ధ్వని. పలాశి=చెట్టు. మునుము=ఎదుఱు. పాదపము= వేళ్ళచేనీరుపీల్చునది— చెట్టు. కలరవోత్తమము=శ్రేష్ఠమైన పావురము.

8. ఘోరాపద=ఆపద. పైకొను=కలుగు. విస్మయము=వింత. కొండ వంటి.........ఘోవును = కలిగిన యాపద కొండంత బరువుగా నుండునది యయ్యును బెండంత తేలికగా తొలఁగు నని భావము.

---

## II. 'లోకోభిన్నరుచిః'

9. గ్రాసము=తిండి. ఖరము=గాడిద. ప్రాంత=సమీపము. తేబరము= శూన్యము—నిష్ప్రయోజనము.

11. ఉందురోటు = ఉందురు కాఁబోలు.

13. కోమిరె = యువతి, పడుచు. పరియాచకము = పరిహాసము, ఎగతాళి.

14. అధిక.........తాస్యుఁడు=ఎక్కువసిగ్గుచేత వంపఁబడిన తల గలవాఁడు. రాసభము=గాడిద. అధిష్ఠింపఁజేయు=ఎక్కించు.

15. వృద్ధజనచయము=ముసలివాండ్రగుంపు. దరింగనరాని=అపారమగు. కింక=కోపము— రూ. అం.— కిన్క, కినుక. ఎడంద=హృదయము.

16. అణుమాత్రము = మిక్కిలికొంచెము, రవ్వంత. గార్దభము= గాడిద. అధివసించు=ఎక్కికూర్చుండు. తనుజుండు = శరీరమువలన పుట్టిన వాఁడు—కుమారుఁడు. దనుజుండు=దనుసంతతివాఁడు—రాక్షసుఁడు.

18. ఘస్మరుఁడు=తిండిపోతు. జాల్ముఁడు=నీచుఁడు. కావరము= క్రొవ్వు, మదము. మాన్యులు=గౌరవార్హులు, మర్యాదచేయఁదగినవారు.

19. ముక్కాలిముసలి = కఱ్ఱ చేతికివచ్చిన ముసలివాఁడు. తగవు= యుక్తము. గ్రుక్కు=మైమఱచు. వివేకరహితుఁడు=యుక్తాయుక్త జ్ఞానము లేనివాఁడు.

20. మందలించు=హెచ్చరించు. తనూజుఁడు=తనుజుఁడు. ఒయ్యన=మెల్లఁగా. మాణవ్యము=బాలురసమూహము. కనలు=కోపించు,

21. కండ్లు=రాళ్లు. నాక=అనక. సుంత=కొంచెము.

22. ఎడ=సమయము. ఎద=హృదయము, ఎద. జడమతి=మందబుద్ధిగలవాఁడు. సాకతము=జాలి, దయ.

23. ఔదల=తల. వాంచు=వంచుకొను. నిజాత్మజుఁడు=తనకొడుకు. నరసంచయము=మనుష్యులగుంపు.

24. శుష్కగార్దభము = బక్కగాడిద. భావ్యము = యుక్తము. వైళము=శీఘ్రము.

25. 'పరోపకారార్థ మిదం శరీరం'=ఈ దేహము ఇతరులకు మేలు చేయుకొఱకు (అయియున్నది).— పరోపకారము చేయుట శరీరము యొక్క ముఖ్యప్రయోజనము.

26. ఖరపదచతుష్టయంబు=గాడిదయొక్క నాలుగుకాళ్లు. పొనరు=ఒప్పు — రూ. అం.—ఒనరు.

28. కడిందినాదు=కఠోరమైన ధ్వని. నిగుడఁదన్ను=సాఁగఁదన్ను. బిరాన=శీఘ్రముగా. పొగులు=తపించు.

29. అనంతచింతాక్రాంతుఁడు = తుదలేని విచారమునకు లోఁబడిన వాఁడు. సుతద్వితీయుఁడు=కొడుకే రెండవవాఁడుగాఁగలవాఁడు—కొడుకును వెంటఁబెట్టుకొనినవాఁడు. స్వబుద్ధిహీనత=తన తెలివిమాలినతనము. తరలు=బయలుదేఱు.

30. చనదు=కూడదు. తనుపు=తృప్తిపఱచు. 'లోకోభిన్నరుచిః'=లోకులు తమతమ యభిప్రాయములయందు వేఱగుచుందురు—'జిహ్వ కొక రుచి పుఱ్ఱెకొక బుద్ధి' ఇది దీనికి సరియైన తెనుఁగుసామెత.

## III. పరోపకారము

31. పిపాస=దప్పి. గీము=గృహము, ఇల్లు దవ్వు=దూరము. కుజచ్ఛాయ=చెట్టునీడ. ఘోరవనసీమ=భయంకరమగు అరణ్యప్రదేశము. కంఠీరవంబు=సింహము.

32. చెంగున=అకస్మాత్తుగా, తటుక్కున. హరి=సింహము.

33. బహుళవహ్నికణములు = పెక్కుమిణుఁగురులు. ఉరులు = జాలు. సమయించు=చంపు. తలఁకు=భయము. మూషికము = ఎలుక. ఉట్టిపడు=అకస్మాత్తుగాఁ గలుగు.

34. మృగేశ్వరుఁడు=మృగరాజు—సింహము.

35. మెసవు=తిను. కసవు......కీటకంబు=పచ్చికమీఁద జీవించు పురుగులప్రాణము (సాధారణముగా) అత్యంతసూక్ష్మ మని గ్రహించునది. సప్తవారాసులు=ఏడుసముద్రములు.

36. వారణ......భూతము=ఏనుఁగుల సమూహముయొక్క కుంభస్థలములను చీల్చుటవలనఁ గలిగిన విశేషమైనకీర్తికి(చీల్చుటకు)కారణభూతము (ముఖ్యసాధనము). భద్రనఖరాళి=మంగళకరమైనగోళ్లవరుస, (వరుసగా నున్న నీగోళ్లు). మాదృశ......మలినీకృతము = నావంటి యల్పజీవియొక్క నెత్తుటిచేత మైలపఱుపఁబడినది.

37. సవరించు=చక్కఁబెట్టు. వెలిబొబ్బమెకము=సింహము.

38. ఒదవు=వ్యాపించు. కరము=మిక్కిలి. నిశాంతము=ఇల్లు.

39. క్రవ్యాదుఁడు=వేఁటకాఁడు. ఉరులు=వలత్రాళ్లు. హర్యక్షము=సింహము. విధి=తలవ్రాఁత. విధి=బ్రహ్మ.

40. గర్జసల్పు=గర్జించు. అహార్యబిలతతి ప్రతిధ్వనులు = కొండగుహల సమూహముయొక్క మాఱుమ్రోఁతలు.

42. వాగుర = వల. స్వప్రాణదుఁడు = తనప్రాణములను ఇచ్చిన

వాఁడు— చంపక విడిచినవాఁడు. తఱి=సమయము.

43. తడవు = అలస్యము. లయకాలకాలుఁడు=సృష్టిని సంహరించు నప్పటి యముఁడు—భయంకరవిగ్రహ మనుట. బడియ=కొయ్య.

44. కేసరి = సింహము. నిజఖరదంతపంక్తి = తనవాడిపల్వరుస. ఉందురువు=ఎలుక. సింహాఖువులు=సింహము, ఆఖువు (ఎలుక). అమేయ సంతోషము=అత్యధికమైన సంతోషము.

45. విరుద్ధము=విపరీతము. సమతన్=సమానముగా. ఉపకృతి=ఉపకారము—సహాయము. లెస్స=మంచి, యోగ్యము.

---

## IV. ముఖస్తుతి

46. అంగద=ఆఁకలి. వాయసకులపుంగవము=కాకిజాతిలో శ్రేష్ఠమైనది—శ్రేష్ఠమైనకాకి. పలలకలము = మాంసపుముక్క. సమీపభూరుహశాఖ=దగ్గఱనున్న చెట్టుయొక్క కొమ్మ.

47. కుడుచు=తిను. క్రోష్టువు=నక్క. కుటిలవృత్తి=కౌటిల్యము—చెడుతలంపు. గిలుబాడు=దొంగిలించు. కదియు=సమీపించు.

48. చిన్ని.........కటారి = (చిన్నిపూవు=ఒకమాదిరి పుష్పము. కటారి=వాడిమొన గల ఒక ఆయుధము.) స్వతస్సిద్ధముగా హానికరమైన దయ్యును పైనున్న తేనెపూఁతవలన దుర్గుణమును మఱుఁగుపఱచుకొనుటయే కాక లేనిగుణము నారోపించుకొని యితరులను వంచించుకటారి. గోముఖ వ్యాఘ్రము=ఆవుమోము గల పెద్దపులి, (పైదానివలె గ్రహించునది). కరట కుల శేఖరంబు=శ్రేష్ఠమైనకాకి.

49. కమనీయగుణుఁడు=(చక్కని) మంచి స్వభావము గలవాఁడు నోఁచిదాఁచిన పున్నియపుంగని = వ్రతములుచేసి కూడఁబెట్టిన పుణ్యమునకు స్థానభూతము. పురుషార్థంబు=పురుషార్థస్వరూపము—ధర్మార్థకామమోక్ష

ములు అని పురుషార్థంబులు నాలుగు.

50. విందులు=బంధువులు. విందుగలుగు=వినోదముకలుగు. ధన్యత=సంతుష్టి. భవంబు=పుట్టుక, జన్మము.

51. నలువ=బ్రహ్మ, (చతుర్ముఖుఁడు). చిలువలదొర=శేషుఁడు, (వేయిపడగలతాల్పు). భవద్రుచిరతాగరిమ=నీచక్కఁదనముయొక్క యాధిక్యము. కలకాలము బ్రతుకు=దీర్ఘజీవియగు. జెట్టి=మల్లుఁడు, (శ్రేష్ఠవాచకము). వేయి ముఖములుగలవాఁడే వర్ణించుట కశక్తుఁ డన్నప్పుడు నాలుగు ముఖములుగలవాని కెట్లు సాధ్యమగు నని భావము.

52. (1) హరినీలము=ఇంద్రనీలము, నలుపు. (2) చక్రయుగము=జక్కవలజోడు, (వర్తులత్వము). (3) నిర్జరనాథ కృపాణము=వజ్రాయుధము, (పదును). (4) ధార్తరాష్ట్రీము=హంస, (మెల్లన). (1) తనువు. (2) వరనయనములు. (3) త్రోటి=ముక్కు. (4) గమనము.—వైభవ మీ నాల్గిఁటితో సమసించును. పైనాల్గింటికి క్రింది నాల్గు క్రమముగా నుపమానములు.

53. భవదీయ ...... సౌష్ఠవంబులు = నీయొక్క చక్కఁదనము కోమలత్వము పరిపూర్తి. స్వాంతము = మనస్సు. హర్షాబ్ధి=సంతోషమనెడి సముద్రము.—నిన్ను చూచుటయందు నామనస్సు అత్యంతసంతోషముచేత తృప్తిపొందక యున్న దని భావము.

54. అక్కజము=ఆశ్చర్యము. కమలజుసుతుఁడు నారదుఁడు—ఇతఁడు సంగీతమునందు ప్రసిద్ధుఁడు.

55. ఎలుఁగెత్తు=కంఠధ్వనిచేయు. సైతము=సహితము. కర్ణరసాయనబు = చెవులపండుగు, (రసాయనము = తియ్యనిపానకము).

56. వెడంగు=బుద్ధిలేనిది (కాకి). నిజగానసరణి=తనపాటయొక్క పద్ధతి. వినుచు = వినిపించు. అలఘుతరఖ్యాతి= అంతకంటె గొప్పకీర్తి.

తనరు=ఒప్పు.

57. క్రవ్యఖండము = మాంసపుతునుక. అడరు = ప్రయత్నించు. భూరిమాయువు=నక్క. చీరు=పిలుచు. దీర్ఘజీవి=కాకి.

58. ఒంటికంటివిహగము=ఏకాక్షి, కాకి—(విహగము=పక్షి).

59. జంబుకము=నక్క. దురదృష్టము = దౌర్భాగ్యము. గతపరాభవము = పొందఁబడిన అవమానము. నెలవు=స్థలము.

60. కార్యనిర్వహణార్థము = పనిసాధించుకొనుటకొఱకు. కలుషమతులు=పాపపుబుద్ధిగలవారు. ఇచ్చకములు=ముఖప్రీతికొఱకు ఆడు మాటలు. చేడ్పాటు=బాధ. అవారి=అపరిమితము. మూఁడు=సంభవించు. స్తోత్రపాఠకులు=స్తుతిచేయువారు.

---

## V. స్వతంత్రజీవనము

61. వృకము=తోఁడేలు. విపినము=అడవి. నికటపురి = దగ్గఱనుండు పట్టణము. శేఁపి=కుక్క.

62. బంధుత్వఁబుం దనదానిఁ = తనబంధుత్వమును. కుక్కురాన్వయమణి=కుక్కలజాతిలో శ్రేష్ఠమైనది.

63. ఆరోగ్యస్థితి=రోగములేకుండుట. చేవ=సత్తువ. రూపోన్నతి=విగ్రహపుష్టి. పోని=పోలిన.

64. కౌలేయకము=కుక్క. కతము = కారణము. సాకల్యము=సంపూర్ణము (సకలత్వము).

65. ఏచు=పోషించు. గొంది=ఇఱుకటపుత్రోవ.

66. అహరహము=ప్రతిదినము. కస్తి=కష్టము. సంగడీఁడు=చెలికాఁడు.

67. సారమేయము=కుక్క. అస్మదుద్యోగము=మాయొక్కకొలువు. ఇయ్యకొను=ఒప్పుకొను.

68. కోకము = తోఁడేలు. అనుకంప = దయ. చరించు = నడచుకొను—ప్రవర్తించు. కుర్కురము=కుక్క.

69. తస్కరులు=దొంగలు. తొడరు=కలుగు.

70. మత్ప్రస్తుతస్థితి = నాయిప్పటియునికి. నిరంతరదుఃఖావహము = ఎడతెగని వ్యసనమును కలిగించునది. కౌతుకము=సంతోషము.

71. జడి=పెద్దవాన. కరువలి=గాలి. ఇడుమ = కష్టము. ఓగిరము= ఆహారము. కూడు=కలుగు.

72. ఈహామృగము=తోఁడేలు. హితోపదేశము = మేలయినబోధ. హాయి=సుఖము. గేహము=ఇల్లు. తగులము=ఆసక్తి. ఊడ్చు=వదలు, విడుచు. క్లేశము=కష్టము.

73. వాకొను=చెప్పు. అదను=(ఔపవిభక్తికము) సమయము.

74. కంధరము = మెడ. హేలాగతి = విలాసముగా. తన్నామధేయము=దాని పేరు.

75. కట్టలుక = మిక్కిలి కోపము. గృహాంగణము = ఇంటియొక్క ముంగిలి. వయస్యుఁడు=స్నేహితుఁడు.

76. దివసకాలము=పగటివేళ.

77. తేపులు=పగళ్లు. మాపులు = రాత్రులు. మన్మానస...పరతంత్రుఁడను = నామనస్సుయొక్క కోరికలకు లోఁబడినవాఁడను—నాయిష్టప్రకారము. పట్లు=స్థలములు.

78. మామకసుఖము=నాయొక్క సౌఖ్యము. ఎమ్ములు = ఎముకలు. మద్యజమానుఁడు=నా అధికారి. ఆత్మహస్తాబ్జము=తనకేలుదమ్మి, కమలము వంటి తనచేయి.

79. మనుగుడుపు పెండ్లికొమరుఁడు = అత్తగారియింటిలో విందులు గుడుచు క్రొత్తపెండ్లికొడుకు (మనుగుడుపు=అల్లెము). అనువు=విధము.

పసందనము=బహుమానము.

80. శరీరగరిమము = దేహముయొక్క స్థూలత్వము — పుష్టి. వెన్నాడు=వెంబడించు.

81. మృగదంశకము = కుక్క. అనిష్టము = సమ్మతిలేమి. వదనము = మొగము. నికాయము = ఇల్లు.

82. సామ్రాజ్యము = ప్రభుత్వము. వరేణ్యుఁడు=శ్రేష్ఠుఁడు.

83. అగారము=ఇల్లు.

84. అన్యులు=ఇతరులు. నిజాంగకంబు = తన దేహము. నిరవగ్రహము=స్వేచ్ఛ.

---

## VI. మాయోపాయము

85. పటుతర శాఖాయతము = మిక్కిలి దృఢమైన కొమ్మల చేత ఎత్తయినది. ఉత్కటపల్లవపర్ణశోభితము=అధికమైన చిగుళ్లచేతను ఆకుల చేతను ప్రకాశించునది. ఫలయుతము=పండ్లతో కూడినది. కుటము=చెట్టు. కుక్కుటము=కోడి. తమి=ప్రీతి.

86. వీనుదోయి=రెండుచెవులు. అమరు = సిద్ధముగానుండు. గ్రాసము=ఆహారము. చెఱలాడు=తిరుగు. ఫేరవము=నక్క.

87. చరణాయుధము = కోడి. ధరణిజము = చెట్టు. తలపోఁత = ఆలోచన. కొఱగామి = పనికిరాకపోవుట. మోసపుటురులు=మోసమనెడి ఉచ్చులు. ఒగిన్=పూనికతో.

88. మిత్ర...మిత్రుఁడు = స్నేహితుల మనస్సులనెడి కమలములకు సూర్యుఁడు—స్నేహితులను సంతోషపెట్టువాఁడు. మిన్న = అధికము. ఈక్షించు=చూచు. పర్వదివసము=పండుగుదినము.

89. అమందసుఖము=అధికమైనసౌఖ్యము.

90. మదీయవాంఛ=నాకోరిక. కృకవాకురాజము = శ్రేష్ఠమైనకోడి.

91. దరిసించు = చూచు. నిరుపమ కౌతుక మహాబ్ధి నిర్మగ్నుఁడు = సమానములేని సంతోషమనెడి గొప్పసముద్రమునందు మునిఁగినవాఁడు— మిక్కిలి సంతోషించినవాఁడు. చరితార్థుఁడు=ధన్యుఁడు. ధరణీస్థలి=భూప్రదేశము.

92. దొర=సమానము. భవద్భావము=నీమనస్సు. కరుణార్ణవులు = దయకు సముద్రము వంటివారు—అధికమైన దయగలవారు. ఆరు=అతిశయించు. సాఁకు=రక్షించు.

93 మడియించు=చంపు. సంగడికాఁడు=స్నేహితుఁడు.

94. కల్లప్రేముడి=లేనిప్రేమ. వెల్లివిరియు=ఉప్పొంగు. అల్లన = మెల్లఁగా. వంచకము=నక్క.

95. సాజము =సహజము. స్నేహబంధము = చెలిమియొక్కకట్టుఁబాటు. చెండాడు = ఖండించు—చెఱచు. చిన్నము=కొంచెము—నాల్గు గురిగింజలయెత్తుగల బంగారునాణెము.

96. మృగచయము = మృగములసమూహము. విహంగము = పక్షి. సంధి=సమాధానము, తామ్రచూడము=కోడి.

97. క్షీరోదకన్యాయము = పాలు నీళ్లు కలసినట్లు. కనరు=రుచ్యము కానిది (కనరులేని=మనఃపూర్వకముగు). అలఁతులు=కొలఁదివారు.

98. హృత్పుటము = మనఃప్రదేశము, (పుటము=దొప్ప, పుటము). పూర్వవైరము = మునుపటిపగ. వక్రమతి=కుటిలమైన మనస్సు. విధానము= నిబంధన. దండము=శిక్ష. నిబంధనము=కట్టుఁబాటు.

99. అభినయించు = అభిప్రాయమును సంజ్ఞలచేత తెలుపు. నిలింప వీథి=ఆకాశము.

101. వింతమెగపుగుంపు = ఇతరమృగముల సమూహము. వెఱ =

భయము. కలరూపము=ఉన్నవిధము.

102. మెట్టువాల్విట్టు=చరణాయుధము—కోడి.

103. కెలను=వైపు. అనిలత్వర = గాలివేగమువంటివేగము. సృగాలము=నక్క.

105. సర్వజంతుతతి = అన్నిజంతువులసమూహము. జాగిలము = కుక్క. జంకు=భయపడు.

106. శునకానీకము = కుక్కలగుంపు. ఏదు=విడుచు. త్వదన్యోన్యసమావేశము = మీయొక్క యొకరితోనొకరు కలసియుండుట. అభీష్టము=కోరిక

107. సంధివార్తాతతి = సంధి వృత్తాంత సమూహము. శ్వానము=కుక్క. పిక్కబలంబుచూపు=పరుగెత్తు. వఱడు=నక్క.

108. కుశలము=క్షేమము. ఋజుపథము=సరియైనదారి.

---

## VII. విద్యాప్రయోజనము

109. అత్యర్థభక్తి = మిక్కిలి స్నేహము. మార్జాలము = శ్రేష్ఠమైనపిల్లి. వినయపూర్వకముగ=అణకువతో.

110. ఆర్యుఁడు = గొప్పవాఁడు. తావకదర్శనప్రాప్తి = నిన్ను చూడఁగలుగుట. మత్పురార్జితపుణ్యఫలము = నాయొక్క పూర్వజన్మమునందు సంపాదింపఁబడిన పుణ్యమనెడు పండు. పృథ్వి = భూమి. సుకృతి=పుణ్యాత్ముఁడు.

111. అద్వితీయులు = అసమానులు. అలఘుశేముషీబృహస్పతులు=గొప్పబుద్ధియందు దేవగురువులు—(అంతటివారనుట). భవదనుగ్రహము=నీదయ.

112. సైఁచు=సహించు. ధీచణుఁడు = మిక్కిలి బుద్ధిమంతుఁడు.

సుధీనుతచరితుఁడు=పండితులచేత స్తోత్రము చేయఁబడిన నడవడిక గలవాఁడు.

113. పామరుఁడు = అజ్ఞానుఁడు. భవదీయ...సమృద్ధి = నీయొక్క విశేషమైనదయయొక్క సంపూర్ణత. నేమము = నియమము. అచ్చెరువడు=ఆశ్చర్యపడు.

114. ప్రజ్ఞ=బుద్ధి. తనియు = తృప్తిపడు. కఱపు= నేర్పించు.

115. అఖిలతంత్రములు=సమస్తమైన ఉపాయములు. కుమారుఁడు=బాలుఁడు, (వాత్సల్యపూర్వకమైన సంబోధన).

116. బిడాలము = పిల్లి. అనఘుఁడు = పాపములేనివాఁడు. భవదాజ్ఞ=మీయుత్తరువు.

117. గమి=సమూహము. సరకు=లక్ష్యము. కలాఁడు=కలవాఁడు.

118. అనయము=ఎల్లప్పుడు. అభీప్సితము = కోరిక. ఒనఁగూడు=లభించు.

119. మొగుచు = మూయు. వేనవేలు = వేయివేలు—అనేకము. కనుగలుగు=జాగ్రత్తపడు. నొడువు=చెప్పు.

120. క్రియ = విధము. పరస్పరసంభాషలు = ఒకరితోనొకరు మాట్లాడుకొనుట. మృగయావిహృతి = వేఁటవిహారము. దొరఁకొను = యత్నించు.

121. పరిసర...ఆరోహణంబు = ప్రక్కనున్న చెట్టెక్కుట. అసువులు=ప్రాణములు.

122. బీరములు = పౌరుషపుమాటలు. సమయవిస్ఫూర్తి = వేళకు జ్ఞాపకమువచ్చుట, తటితెలివి. వాతన్=నోటియందు. కెడయు=చచ్చు.

123. విద్యాసహస్రము = వేయివిద్యలు. కలితఫలదాయి = మంచి ఫలము నిచ్చునది. పరిమళ...కోటి = వాసనలేని కోటిమోదుగు పూవులు. వలచు=పరిమళించు.

## VIII. స్వాశ్రితము

124. క్షితి = భూమి. అక్షీణసుఖాస్పదము=తఱుఁగని (స్థిరమైన) సౌఖ్యమునకు ఆశ్రయమైనది. మక్షిక=ఈఁగ. అక్షరతర్కము = తీఱని వాదము.

125. కీటములు = పురుగులు. సిద్ధాంత...వాదంబు = స్థాపించుట ఆక్షేపించుట మొదలగాఁగలిగిన తగవు. చర్వణ=ఈఁగ.

126. నగభేది=ఇంద్రుఁడు. మోదదంబు=సంతోషమునిచ్చునది.

127. నివేదనము = ఆరగింపు. అపార...పదార్థములు=మితములేని తియ్యనిరసముచేత ఒప్పుచున్నట్టి సమస్తమైన వస్తువులు. నిచ్చలు = ఎల్లప్పుడు.

128. పూఁబోణులు = స్త్రీలు. సుందరపేశలకటతటములు=అందమయినట్టియు మృదువైనట్టియు చెక్కిళ్లయొక్క ప్రదేశములు. నిరతము= ఎల్లప్పుడు. నెక్కొను=అతిశయించు.

129. అనర్ఘ...సీమలు = రాజులతలలయందలి వెలలేని సొమ్ముల యొక్కయు కిరీటములయొక్కయు కొనలప్రదేశములు. చిత్తవృత్తి=ఇష్టప్రకారము. తన్మందిరవిహారము=వారియింటియందు తిరుగుట.

130. అమిత...ఆలయములు = మిక్కిలి పరిశుభ్రములైన దేవళములు. మానిత...మకరందము = పూజింపఁబడు బంగారుప్రతిమల తలలకొనలయందు మనుష్యులచేత ఉంచఁబడిన పూవుదండల సమూహమునందలి మనోహరమైన పుష్పములనుండి కాఱెడు తేనె.

131. తత్సమములు=వానికి(అసుఖములకు) సమానమైనవి. కాఠిన్య= కష్టము.

132. ఆధిక్యము=గొప్పతనము. విసపుంజఱునవ్వు = విషముతో కూడిన (కుత్సితపు) మందహాసము. పిపీలికాగ్రణి=శ్రేష్ఠమైన చీమ.

134. విందు=ఆతిథ్యము—(నీచెప్పినవిందు లని అన్వయము).

135. అనాయాసము=ప్రయాసలేమి. గడనసేయు = సంపాదించు. పుచ్చు=జరుపు.

136. కోలుచు=ధాన్యము. గవని=ముఖద్వారము. లాఁగ=రంధ్రము. యథేచ్ఛ=ఇష్టప్రకారము. నిట్టుపాసము=శుష్కోపవాసము.

137. ఎఱ=ఆహారము. ఎఱచి=మాంసము.

138. అందలము...జోలెవేయు = (త్వరగానశించు) స్వల్పసుఖము పొందు—(ఒకనాఁడువిందు ఒకనాఁడుమందు) ఇది సరియైన మఱియొక లోకోక్తి. అనన్యప్రాప్యము=ఇతరులకు పొందరానిది. పగఱ=శత్రువులు.

139. తేరగా=కష్టపడకుండఁగా. ఆజస్రము=ఎల్లప్పుడు. స్మయంబు=గర్వము.

140. విత్తము=ధనము. అన్యభాగ్యోపజీవులు=ఇతరులభాగ్యమువలన జీవించువారు. హుళిక్కి=లేదు.

Andhra Patrika Press, Madras—1915

# కవిత్వోపాయనము

కాళ్లకూరి గోపాలరావు

రచియించిన యీ కృతి

శ్రీ జార్జిచక్రవర్తియు శ్రీ మేరీచక్రవర్తినియు

వేల్సుయువరాజదంపతులుగా

1905-6-వ సంవత్సరమునందు చెన్నపట్టణమునకు విచ్చేసినపుడు

ప్రభుభక్తిపురస్సరముగా సమర్పింపఁబడి

కృతజ్ఞతాభివాదపూర్వకముగా స్వీకరింపఁబడియె

## అభిప్రాయములు

ఆర్యమతబోధిని.— ఒక చిన్న హస్తాభరణమగు పుస్తకము. ఈ పద్యములయందు రావుగారు శ్రీవారికి, పూర్వులీ హిందూదేశమునకు నొనర్చిన కొన్ని మహోపకారము లగ్గడించుచు వారిని గొనియాడి తమకుఁ గల భక్తివిశ్వాసములు వెల్లడిచేసికొనిరి. పద్యములు హృద్యములుగా నున్నవి.

మనోరమ.— గ్రంథము సలక్షణమై మనోహరముగా నున్నది.

కృష్ణాపత్రిక.— కవిత్వము పటుత్వము కలిగి, ప్రౌఢముగను, రసవంతముగను ఉన్నది. ఈ చిన్న పొత్తము సమస్తవిషయములచేతను శ్లాఘాపాత్ర మని మా యభిప్రాయము.

సువర్ణలేఖ.— పద్యములు ధారాళముగా నడుచుచున్నవి.

శశిలేఖ.— ఈ పద్యములు ముచ్చటగ నున్నవి..............ఇట్టి బుద్ధికౌశలము గలవారిని ప్రాజ్ఞులు ఆదరించుట తగు నని తోఁచుచున్నది

దీని నాంగ్లేయపత్రికలు సైతము కొనియాడినవి

పంచిపెట్టుటకు వేయఁబడిన మొదటికూర్పు ప్రతులైపోయినవి

రెండవకూర్పు సిద్ధమగుచున్నది. వెల 2 అణాలు మాత్రము

ప్రతులు కావలయువారు గ్రంథకర్తకు వ్రాయుఁడు

4, ఆచారప్పన్ సందు, జార్జిటవును, మదిరాసు